నామాపూర్ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న మంత్రి ఈశ్వర్

కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేసి..

ఘనంగా నామాపూర్ సర్పంచ్ జన్మదిన వేడుకలు

కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన కొప్పుల

పెగడపల్లి, అక్టోబర్ 27: నామాపూర్ గ్రామ సర్పంచ్ ఇనుగాండ్ల కరుణాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం దోమలకుంట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కరుణాకర్‌రెడ్డితో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నామాపూర్ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, ఎంపీపీ గోళి శోభ-సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ చిర్ర రజిత-రమణాకర్, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, మండల సర్పంచులు రాజేశ్వర్ రావు, బాబుస్వామి, కొండయ్య, బాల్సాని నిహారిక-శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, కో-ఆప్షన్ సభ్యుడు రహీం, మండల అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు ఇరుగురాల ఆనందం, ఉపాధ్యక్షుడు మాదారపు కరుణాకర్‌రావు, మార్కెట్ డైరెక్టర్లు పలుమారు విజయ్‌యాదవ్, మడిగెల తిరుపతి, నాయకులు పుల్లూరి సత్యనారాయణ, ఆరెల్లి లక్ష్మీరాజం, కాశెట్టి వీరేశం, జెరిపోతుల శ్రీనివాస్, బోగ లక్ష్మీనారాయణ ఉన్నారు.

నేడు మంత్రి ఈశ్వర్ ప్రజా ఆశీర్వాదయాత్ర

ధర్మపురి, అక్టోబర్ 27: బుద్దేశ్‌పల్లి, తుమ్మెనాల, నర్సయ్యపల్లి గ్రామాల్లో మంత్రి ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించనున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొగిలి శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశీర్వాద యాత్రలో ఆయా గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి



కప్పరావుపేటలో సమావేశమైన అడ్వైజరీ కమిటీ చైర్మన్

వెల్గటూర్, అక్టోబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు దొరిశెట్టి వెంకటయ్య పిలుపునిచ్చారు. కప్పరావుపేటలో పార్టీ నాయకులు సమావేశమయ్యారు. సమావేశంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంకోజు తిరుమలాచారి, నాయకులు గండ్ర సుధీర్‌రావు, గండ్ర నర్సింగరావు, సుధాకర్‌రావు, కునమల్ల లింగయ్య, వ్యాళ్ల రాంరెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, పదిరె నారాయణరావు, అల్లం దేవక్క, జక్కుల రామయ్య, బోడకుంట అశోక్, శ్రీరాముల మల్లేశం ఉన్నారు.

నేడు భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి, అక్టోబర్ 27: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న యమధర్మరాజు స్వామివారి ఆలయంలో శనివారం భరణి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉదయం పండితులు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈవో కోరారు.

దొంగతుర్తి యువకుడికి డాక్టరేట్

ధర్మారం, అక్టోబర్27: దొంగతుర్తి గ్రామానికి చెందిన సలాకపురి రాకేశ్ డాక్టరేట్ సాధించాడు. రాకేశ్ ట్రాఫిక్ సాంద్రతపై పరిశోధనపై చేశారు. జంక్షన్‌లలో ట్రాఫిక్‌ను తగ్గించడంపై అధ్యయనం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ డీ రవీందర్ పట్టా అందజేశారు. ప్రస్తుతం రాకేశ్ హైదరాబాద్‌లోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. రాకేశ్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందించారు.

అందుబాటులో ఉండే లీడర్..

కొప్పుల ఈశ్వర్

- ప్రజా సమస్యలు పరిష్కరించే నాయకుడినే గెలిపించుకుందాం
- ఎన్నికలప్పుడే వచ్చేవారి మాటలు నమ్మి మోసపోవద్దు
- నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని, ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడిని ఆదరించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. కేవలం ఎన్నికల కోసం వచ్చే వారితో అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ధర్మపురి నియోజకవర్గాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తున్న కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏండ్ల తరబడి నెలకొన్న సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తు చేశారు. కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

వెల్గటూర్ : మాట్లాడుతున్న పార్టీ నాయకురాలు కొప్పుల స్నేహలత

వెల్గటూర్, అక్టోబర్ 27: ఎండపల్లి మండలంలోని కొత్త పేటలో ఎల్ఎం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొప్పుల స్నేహలత, పార్టీ సీనియర్ నాయకుడు జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు మామిడిపల్లి రామయ్య, నాయకులు గంగాధరి రాజేశం, కూచనపల్లి రవీందర్, బూరగడ్డ మౌనిక, జాడి దుశ్వంతరాణి, జాడి రాధ, కూచనపల్లి రాయమల్లు, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి : పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, అక్టోబర్ 27: పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రంతో పాటు కేసీఆర్ బాటలో ఇంటింటికీ ఈశ్వరన్న పేరుతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ అందజేశారు. ప్రచారంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ.. మంత్రి ఈశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గంలోని 35 వేల మంది లబ్ధిదారులకు రూ.83 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారన్నారు. 453 మందికి ఎల్‌వోసీలు అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో సాగునీటి లభ్యత పెంచి లక్షా 26వేల ఎకరాలకు సాగునీరందిస్తున్నామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల నిర్మాణంతో పాటు చెరువులన్నీ పునరుద్ధరించామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 90 శాతం రహదారుల అభివృద్ధితోపాటు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. రైతాంగానికి నిరంతరం విద్యుత్ సరాఫరా చేస్తున్నామన్నారు. పల్లెప్రగతి ద్వారా గ్రామాలు అభివృద్ధి సాధించాయన్నారు. ధర్మపురిలో 50 పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని నిర్మించిందని చెప్పారు. ధర్మపురిలో ఉన్న 30 పడకల పీహెచ్‌సీని 50 పడకలుగా అప్‌గ్రేడ్ చేయించారన్నారు. మేజర్ పంచాయతీగా ఉన్న ధర్మపురిని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించి అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, నాయకులు శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, భారతపు గుండయ్య, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి, వొడ్నాల ఉమాలక్ష్మి, కార్తీక్ తదితరులున్నారు.

పెగడపల్లి : ఎన్నికల ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

పెగడపల్లి, అక్టోబర్ 27: మండల కేంద్రంలో ధర్మపురి ఎమ్మెలేయ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం 10 ఏండ్లలో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు అందజేస్తూ ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ, పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ మేర్గు శ్రీనివాస్, ఎంపీటీసీ బొమ్మెన జమున-స్వామి, మాజీ వైస్ ఎంపీపీ మాదారపు కరుణాకర్‌రావు, విండో డైరెక్టర్ గండ్ర ప్రవీణ్‌రావు, పార్టీ పట్టణాధ్యక్షుడు బోగ లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు ఏడుమ్యాకల పద్మ, కొత్త జమున, గట్టు లక్ష్మి, మహిళా నాయకురాలు జమున, గంగవ్వ తదితరులున్నారు.

కారు గుర్తుకే ఓటెయ్యండి

- మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

ఖిలావనపర్తిలో మ్యానిఫెస్టో అందిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి ఈశ్వర్ కూతురు నందిని

ధర్మారం, అక్టోబర్ 27: ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని రెండో రోజైన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో పాటు, ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి ఈశ్వర్ చేసిన అభివృద్ధిపై ' కేసీఆర్ బాటలో ఇంటింటికీ ఈశ్వరన్న పేరిట ముద్రించిన కరపత్రాలతో ఆమె పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు అందిస్తూ ఓటు అభ్యర్థించారు. నందిమేడారంలో 50 పడకల దవాఖాన నిర్మించడం తదితర అంశాలను ఆమె ప్రజలకు వివరించారు. అలాగే ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ప్రజలకు అందించిన సేవలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి ఈశ్వర్‌ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని విన్నవించారు. ప్రచారంలో గ్రామ సర్పంచ్ సాగంటి తార, ఎంపీటీసీ మోతె సుజాత, ఉప సర్పంచ్ కీసర స్వరూపారాణి, ఆర్‌బీఎస్ మండల కో ఆర్డినేటర్ పాకాల రాజయ్య, గ్రామ కో ఆర్డినేటర్ జంగిలి గట్టు స్వామి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, గ్రామాధ్యక్షుడు మోతె అంజయ్య, పార్టీ అనుబంధ మండలాధ్యక్షురాలు గుజ్జేటి కనక లక్ష్మి, మహిళా నాయకులు దేవి లావణ్య, దేవి రేణుక, మద్దునాల వెంకటేశ్, కాంపెల్లి రాజయ్య, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- రైతుబంధు సాయం నిలిపివేయాలని కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేయడంపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
- ధర్మారంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ధర్మారం అక్టోబర్ 27 : రైతుబంధు సహాయాన్ని ఆపేయాలని అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతులు ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పక తప్పదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. రైతుబంధు పథకం సహాయాన్ని ఆపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేయడంపై ధర్మారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టి మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో నిరసన వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీ, నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు వ్యతిరేకుల్లారా ఖబడ్దార్ అంటూ నినదించారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆందోళన కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ పూస్కూరు జితేందర్ రావు, నందిమేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు తాళ్ల మల్లేశం, కారుపాకల రాజయ్య, కల్లెం గంగారెడ్డి, సూరకంటి శ్రీనివాస్ రెడ్డి, సాగంటి తార కొండయ్య, అడువాల అరుణ జ్యోతి - రవి, ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ధర్మపురి లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ బోర్డు డైరెక్టర్ జైన రాజమౌళి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన, ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, ధర్మారం పట్టణాధ్యక్షుడు బాస తిరుపతి రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు దేవి లావణ్య తదితరులు పాల్గొన్నారు.